క్లుప్తంగా

ఉచిత కంటి వైద్యశిబిరం

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి గ్రామంలో నల్లగొండకు చెందిన ఈషా కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఆదివారం ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం ప్రారంభించారు. ఆధునిక వైద్య పరికరాలతో కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు, మందులు అందజేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ పిట్ట క్రిష్ణారెడ్డి, నిర్వాహకులు లలిత్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది నవీన్, సాయిచరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అంజయ్య


అంజయ్య

అడ్డగూడూరు: జూనియర్ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అడ్డగూడూరు మండలంలోని డి. రేపాక గ్రామానికి చెందిన చిప్పలపల్లి అంజయ్య ఎన్నికైనట్లు ఆదివారం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొలిపాక మధు, జనరల్ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. తనకు రాష్ట్ర కమిటీలో ఎన్నిక చేసినందుకు చిప్పలపల్లి అంజయ్య కృతజ్ఞతలు తెలిపారు.

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాలకు ఎంపిక


గూడెపు సిరి

అడ్డగూడూరు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గూడెపు సిరికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీఓఈ) కళాశాలలో సీటు లభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రహీమున్నీసా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిరిని పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

సమస్యలు పరిష్కరించాలి

అడ్డగూడూరు : అర్చకుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న తలపెట్టిన చలో సెక్రెటిరియట్‌ను విజయవంతం చేయాలని ధూప, దీప అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాదు వాసుదేవ శర్మ, జిల్లా సహాయ కార్యదర్శి వల్లంభట్ల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. నూతనంగా నియమాకమైన అర్చకులకు వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వెంకశ్వర శర్మ,వెంకటాచార్యులు, సీతారామూర్తి,కార్తిక్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దరావులపల్లిలోని శ్రీ భూనీల సమేత శ్రీ రంగనాయక స్వామి దేవాలయ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా జడల అంజయ్య, వైస్‌చైర్మన్‌గా చేగూరి ప్రభాకర్, ధర్మకర్తలుగా చిలుక బుచ్చయ్య, ఏనుగు కొండల్‌రెడ్డి, మత్రిపాల యాదయ్య, పల్లా విష్ణువర్ధన్‌రెడ్డి, పెద్దబోయిన రామకృష్ణ, గుర్రాల శంకరయ్య, చెన్నబత్తిని నాగభూషణ్, సంగెం గణేశ్, వర్కాల బాలచందర్, మోటె బాలకృష్ణ, పంతంగి భానుప్రకాశ్ చారి ఎన్నికయ్యారు.

కురుమ సంఘం కమిటీ..

రాజాపేట : మండలంలోని రఘునాథపురం, నర్సాపురం గ్రామాల్లో ఆదివారం కురుమ సంఘం కమిటీలను ఆ సంఘం అడాక్ కమిటీ కన్వీనర్ వస్పరి సుధాకర్ సమక్షంలో ఎన్నుకున్నారు. నర్సాపురం గ్రామ అధ్యక్షుడిగా ఎమ్మ శ్రీను, ఉపాధ్యక్షుడిగా ఎమ్మ ఇస్తారి, రఘునాథపురం అధ్యక్షుడిగా బీజన నరేందర్, ఉపాధ్యక్షుడిగా రాసూరి వెంకటేశ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాసూరి నర్సయ్య, బీజన వెంకటేశ్, గొర బక్కులు, మీస బాలమల్లయ్య, రేగు సిద్దులు, శ్రీకాంత్, బైరి పాండు, పుప్పాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


నివాళులర్పిస్తున్న చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సాయిబాబా కాలనీకి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు మూల నర్సింహ తండ్రి మూల కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం మృతుడి కుటుంబాన్ని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పైళ్ల సోమిరెడ్డి పరామర్శించారు. కిష్టయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ యుగేందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కారుపోతుల వెంకన్న, ఎండీ సమీర్, కాంగ్రెస్ పట్టణ యూత్ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, నిమ్మల శ్రీనివాస్, అంజయ్య, శ్రీకాంత్, సాయి పాల్గొన్నారు.

బాలరాజు కుటుంబానికి మార్కెట్ చైర్మన్ పదవి ఇవ్వాలి

మోత్కూరు : మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ కుటుంబానికి ఇవ్వాలని పాటిమట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామానికి చెందిన రాచకొండ బాలరాజు గత పది సంవత్సరాలుగా పార్టీ కోసం అంకిత భావం, క్రమశిక్షణతో పనిచేస్తున్నారన్నారు. సమావేశంలో మాజీ ఉప సర్పంచ్ కొత్తోజు కృష్ణ, రాములు, యాదయ్య, రచ్చ విఠల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎల్లారెడ్డి, రాంరెడ్డి, అనూప్, రాజిరెడ్డి, రేగటి అశోక్ పాల్గొన్నారు.

ఇంటింటా.. ఆధ్యాత్మికత

- రఘునాథపురం గ్రామస్తులు నిత్యం దేవాలయాల సందర్శన
- ఏటా కలిసికట్టుగా బ్రహ్మోత్సవాలు
- అయ్యప్ప,వేంకటేశ్వరస్వామి, ఆంజనేయ, శివమాలలు వేస్తున్న భక్తులు
- వెల్లివిరుస్తోన్న భక్తిభావం


నగర సంకీర్తన చేస్తున్న రఘునాథపురం గ్రామస్తులు


శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామస్తులు ఆధ్యాత్మిక చింతనలో గడుపుతున్నారు. నిత్యం దేవాలయాల సందర్శన, పూజలు, అభిషేకాలు, అర్చనలు, ఏదో ఒక మాలధారణ గావిస్తుండడంతో గ్రామంలో భక్తిభావం వెల్లివిరుస్తోంది. గ్రామస్తులంతా కులమతాలకు అతీతంగా నిత్యం ఉదయాన్నే స్నానం ఆచరించనిదే ఏ కార్యక్రమాలు చేపట్టరు.

కలిసికట్టుగా బ్రహ్మోత్సవాలు

గ్రామంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, శివాలయం, రామాలయం ఉన్నాయి. వీటితో పాటు రామస్వామి గుట్టపై ప్రతి ఏటా ఊరుఊరంతా మూకుమ్మడిగా బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. దేవతామూర్తుల కల్యాణోత్సవాలే కాకుండా గోపాష్టమి, గోదాదేవి కల్యాణం, ఏకాదశి రోజు సామూహిక ఏకనామ నగర సంకీర్తన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా నిత్యం ఏదో ఒక ఆలయాన్ని సందర్శిస్తారు. పూజలు, అభిషేకాలు, అర్చనలు చేయడంతో పాటు ఉపవాస దీక్షలు చేపడతారు.రఘునాథపురంలోనే కాకుండా పరిసర గ్రామాలైన చిన్నగౌరాయపల్లి, గౌరాయపల్లి, సాదువెల్లి తదితర గ్రామాల్లోనూ ఇస్కాన్ భక్తులు హరేకృష్ణ, హరేరామ మాలతో నిరంతరం దేవుడి జపంచేస్తూ కఠినదీక్షతో ఆధ్యాత్మిక నియమాలు పాటిస్తున్నారు. పొట్టిమర్రివద్ద ఉన్న శ్రీకృష్ణ దేవాలయంలో నిత్య భజనలు కొనసాగుతున్నాయి.

నిత్యం ఆలయాలను సందర్శిస్తాం



మా గ్రామస్తులను నిత్యం ఏదో ఒక ఆలయాన్ని సందర్శిస్తుంటాం. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిచే కళ్యాణం, ఏకాదశి పూజలు, ధనుర్మాసంలో గోదాదేవి పూజలు, కల్యాణం తదితర కార్యక్రమాలు మూకుమ్మడిగా నిర్వహిస్తాం.

– సామల భాస్కర్, రఘునాథపురం

భక్తిభావం అలవడుతుంది



రఘునాథపురంలోని ఆలయాల్లో నిత్య పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటాం. శ్రీ వేంకటేశ్వర కల్యాణం, రామ పూలు, ఏకనామ భజనలు, గోపూజ తదితర కార్యక్రమాలు గ్రామస్తులంతా పాల్గొంటారు. దీంతో భక్తి భావం నెలకొంటుంది.

– మదూరి సునంద, రఘునాథపురం

కనులపండువగా సహస్ర ఘటాభిషేకం


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం టై అండ్‌డై అసోషియేషన్ ఆధ్వర్యంలో సహస్ర ఘటాభిషేకం కార్యక్రమాన్ని కనులపండువగా నిర్వహించారు. స్థానిక చిన్నేటి వాగు నుంచి మహిళలు పవిత్రజలాలను కలశాలలను తీసుకుని డప్పువాయిద్యాలతో ప్రదర్శనగా వచ్చి శివలింగానికి జలాభిషేకం చేశారు. అనంతరం పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. పొన్నసేవ, శివపంచాయతన యజ్ఞం, పూర్ణాహుతి నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. వేడుకల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బడుగు చండీకేశ్వర్, ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, కార్యదర్శి రుద్ర బాలరాజు, రాజారమేశ్, ధర్మకర్తలు భారత బాలరత్నం, మంగళపల్లి రమేశ్, పాలాది యాదగిరి, సీత కృష్ణ, బోనగిరి యాదగిరి, భోగ సిద్దిరాములు, యాదగిరి, బాల్‌నర్సింహ, భార్గవి, రాజ్యలక్ష్మి, సీత వరమ్మ, పట్నం పారిజాత, భారత లవకుమార్, కర్నాటి బాలరాజు, ముత్యాలు, కుడికాల రామనర్సింహ, ముస్కూరి నర్సింహ, గంజి బాలరాజు, వనం దశరథ, సీత సుధాకర్, మంగళపల్లి రమేశ్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, పాక మల్లేశ్, సామ మధుసూధన్‌రెడ్డి, తడక రమేశ్, భారత లవకుమార్, మర్రి నర్సింహారెడ్డి, కౌన్సిలర్ భోగ భానుమతివిష్ణు, సూరెపల్లి రమేశ్, తడక గౌరీశంకర్, సీత సుధాకర్, మెరుగు శశికళ, అరవింద్, బాలకృష్ణ పాల్గొన్నారు.

భువనగిరి బస్టాండ్‌లో రద్దీ


భువనగిరి బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

భువనగిరిటౌన్ : భువనగిరి బస్టాండ్ ఆదివారం ప్రయాణికులతో కిటకిటలాడింది. సకాలంలో బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. దీంతో ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలు ఆశ్రయించాల్సి వచ్చింది. బైపాస్ నుంచి వెళ్లే బస్సులు బస్టాండ్‌కు రావడం లేదని బస్సులు బస్టాండ్‌కు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు ఎన్నో సార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

అయోధ్యకు బయలుదేరిన నాయకులు


చౌటుప్పల్ : జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న రమనగోని శంకర్


తుర్కపల్లి: అయోధ్యకు బయలుదేరి వెళ్తున్న బీజేపీ నాయకులు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామం నుంచి పలువురు ఆదివారం అయోధ్యకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామంలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భువనగిరి రైల్వేస్టేషన్ వరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సును జిల్లా టెలికాం అడ్వయిజరీ బోర్డు సభ్యుడు రమనగోని శంకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దాసోజు భిక్షమాచారి, పిల్ల బుచ్చయ్య, పల్లె వెంకట్‌రెడ్డి, కడారి అయిలయ్య, ఊదరి రంగయ్య, ఎర్ర గణేష్, పెద్దగోని జంగయ్య, సప్పిడి లింగారెడ్డి, పర్నె శేఖర్‌రెడ్డి, బాతరాజు గణేష్, లింగస్వామి, ఎర్రగోని శ్రీనివాస్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు, కర సేవకులు ఆదివారం అయోధ్యకు బయలుదేరి వెళ్లారు. అయోధ్యకు వెళ్లిన వారిలో రాష్ట్ర నాయకులు యాట పెంటయ్య , కొక్కొండ లక్ష్మీనారాయణ, ఆకుల సైదులు, నరేందర్‌నాయక్, పాండు, జక్కుల వెంకటేశం, కనకయ్య, భాస్కర్, శ్రీకాంత్‌నాయక్, సాయికుమార్, మలోత్ శ్రీనివాస్, మనోహర్‌రెడ్డి, బాల్‌నర్సింహ, మాలోత్ రమేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రం నుంచి సుమారు 20 మంది భక్తులు ఆదివారం భువనగిరి నుంచి అయోధ్యకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రైలులో అయోధ్యకు బయలుదేరి వెళ్లారు. అయోధ్యకు బయలుదేరి వెళ్లినవారిలో దొంతి నర్సింహరెడ్డి, కొణతం నాగార్జున్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, జక్కా మోహన్‌రెడ్డి, బయ్యని రాజు, గౌరు చంద్రశేఖర్, గుజ్జ సత్యనారాయణ, తిరుమలేష్, చేకూరి మల్లేషం, ముత్తినేని తిరుమలేష్, పేలపూడి మధు, ఎడమ మధు, కొణతం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం


గుండాల : క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ కుచాల సుశీల అంజిరెడ్డి


బీబీనగర్ : క్రీడాకారులకు టీషర్టులు అందజేస్తున్న నాయకులు

గుండాల : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంపీటీసీ కుంచాల సుశీల అంజిరెడ్డి అన్నారు. ఆదివారం మండలానికి చెందిన పలువురు క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువకులు భిక్షం, స్వామి, యాదగిరి, ఆంజనేయులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కీడ్రా పోటీలు

గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న గ్రామీణ క్రీడోత్సవాలు ఆదివారం కొనసాగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి ఈరసరపు యాదగిరి గౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ షర్ఫోద్దిన్, పీఈటీలు నర్సి రెడ్డి, అమరేందర్, మహేష్ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

బీబీనగర్: మండలంలోని రహీమ్‌ఖాన్‌గూడెం గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రీమియర్ లీగ్–7 క్రికెట్ పోటీలను ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోళి పింగళ్‌రెడ్డి ప్రారంభించారు. 120మంది క్రీడాకారులకు టీషర్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బస్వయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు అక్బర్, పింగళ్ సేవాదళ్ నాయకులు రఘునందన్, మోయిన్, నరేందర్, నర్సింహ రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుడిమల్కాపురం గ్రామానికి చెందిన మన్నె భీమారెడ్డి చికిత్స నిమిత్తం రూ. 2.75లక్షల ఎల్‌ఓసీని ఆదివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ముద్దంగుల నర్సింహ, అంతటి ధనరాజ్, మన్నె నర్సింహ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిర్లింగాల మహా పడిపూజ

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని వంకమామిడి గ్రామంలో ఆదివారం ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజను సుర్వి శివగౌడ్ నివాసంలో గురుస్వామి సుర్వి సత్యనారాయణస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సామ రవీందర్‌రెడ్డి, బొడిగె శంకరయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు నర్సిరెడ్డి, అంజయ్య, ధనుంజయ్య, నర్సింహ, అశోక్, భక్తులు బాలు, దుర్గ, శివ, ధనుంజయ్య, లింగస్వామి, హేమంత్, కృష్ణ భాస్కర్, శ్రవణాంకర్, సతీష్, రాజు, సాయి, నర్సింహ, శ్రీకాంత్, మహేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం


బహుమతి అందజేస్తున్న నాయకులు

రామన్నపేట : మండలంలోని ఉత్తటూరు గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల విజేతలకు ఆదివారం బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పోతుల మత్స్యగిరి, మాజీ సర్పంచ్ జెట్టి బాలమల్లయ్య, వెంకటేశ్వర్‌రావు, శ్రీ నివాసరావు, ఏనుగు వెంకట్‌రెడ్డి, మల్లయ్య, కుందారపు ధనుష్, లింగయ్య, నర్సింహ, రాంబాబు పాల్గొన్నారు.

విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయాలి


సమావేశంలో పాల్గొన్న నాయకులు

బీబీనగర్: ఈ నెల 20న భువనగిరిలో నిర్వహించనున్న విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంగారెడ్డి, నాయకులు ప్రభాకర్, గోపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, కొండల్, ఉప్పలాచారి, సాయి, పాండు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన

గుండాల : మండలంలోని అనంతారం గ్రామంలో ఆదివారం బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుమ్మ డెన్నిస్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి


భువనగిరిటౌన్ : ప్రశ్నపత్రం ఆవిష్కరిస్తున్న ఎస్ఐ నాగరాజు


బీబీనగర్ : టాలెంట్ టెస్టు రాస్తున్న విద్యార్థులు


భూదాన్‌పోచంపల్లి : పరీక్ష రాస్తున్న విద్యార్థులు

భువనగిరిటౌన్ : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని ఎస్ఐ నాగరాజు అన్నారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శ్రీ వైష్ణవి జూనియర్ కాలేజ్ ఆవరణలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్ష పత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కల్లూరి మల్లేశం, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పగిడాల జలందర్ రెడ్డి, ప్రైవేట్ జూనియర్ కాలేజ్‌ల ఉమ్మడి జిల్లా కార్యదర్శి మధిర మల్లేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, పట్టణ అధ్యక్షుడు ఈర్ల రాహుల్, ఎస్ఎఫ్ఐ గర్ల్స్ జిల్లా కన్వీనర్ కుకుట్ల శివాని కో కన్వీనర్ సిరికొండ భవ్య, సిరికొండ కావ్య, పట్టణ ఉపాధ్యక్షులు ఎండీ నేహాల్, ఎస్ఎఫ్ఐ నాయకులు పదాల శివ, మహేష్, మనోజ్, వెంకట్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఆదివారం టాలెంట్ టెస్టును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్, ఎస్ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు వేముల జ్యోతిబసు, పొలేపాక విష్ణు, బోలుగుళ్ల కావ్య బుగ్గ ఉదయ్ కిరణ్ వేములకొండ వంశీ ఎస్,కే ఫర్దిన్, మైసొల్ల నరేందర్, నేహ, సాయి పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలోని లిటిల్ బర్డ్స్ హైస్కూల్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టును నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సందెల రాజేష్, పవన్, దేవరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాశీమ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మహేందర్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు శివకుమార్, ప్రకాష్, మనోజ్, లింగస్వామి, రాము, విక్రం, నగేష్, లక్ష్మణ్, ఫర్హన్, శిరీష పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షలపై భయం వీడాలి

భూదాన్‌పోచంపల్లి : విద్యార్థులు పరీక్షలంటే భయం వీడాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు సుద్దగోని పరమేశ్వర్, గంగదేవి సాయినాథ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వివిధ పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే నెలలో పదో తరగతి వార్షిక పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం నింపేందుకు టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీలకంఠం, శివ, అజయ్, నందు, శశిధర్, దుర్గాప్రసాద్ పలువురు ఎస్ఎఫ్ ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ


భూమి పూజ చేస్తున్న నాయకులు

రామన్నపేట : మండలంలోని బోగారం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.కాశీరాం, ఎంపీటీసీ గోగు పద్మాసత్తయ్య మాజీసర్పంచ్‌లు కూనూరు గోపాలు, అంతటి పద్మారమేష్, గంపల రామచంద్రారెడ్డి, రాపోలు శివరంజనీ బలరాం, మేడి రామలింగం, గాదె శోభారాణి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మేడి క్రిష్ణ, మేడి వినోద యాదయ్య, రవిందర్, నర్సింహ, మల్లేష్, వెంకటేష్, కిరణ్, నర్సింహ, ఆంజనేయులు, యాదయ్య, క్రిష్ణ నరేష్, లింగస్వామి పాల్గొన్నారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

రామన్నపేట : విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలని డీటీఓ గంటా రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని వివేకానంద డివైన్‌మోడల్ స్కూల్‌లో జరిగిన ప్రీ ప్రైమరీ విభాగం వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ తిరుగుల మమతా మల్లికార్జున్, ఉపాధ్యాయులు అస్మా, మల్లేశం, శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ అభివృద్ధికి కృషిచేయాలి

మోత్కూరు : గ్రంథాలయ అభివృద్ధికి కృషిచేయాలని మాజీ సర్పంచ్ మరిపల్లి యాదయ్య అన్నారు. ఆదివారం మండలంలోని పాలడుగు గ్రామంలో గ్రంథాలయం అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. గ్రంథాలయ అభివృద్ధి కోసం నిధుల సమీకరణ, పోటీ పరీక్షల నిమిత్తం కావాల్సిన పుస్తకాల సేకరణ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో బరిగెల రాజు, అబీబ్, పబ్బు కంఠం, ముప్పిడి అశోక్, హరికృష్ణ, స్వరాజ్, ఉమేష్ పాల్గొన్నారు.

నాగిరెడ్డికి సన్మానం

భువనగిరిటౌన్ : బదిలీపై వెళ్తున్న మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డిని ఆదివారం పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు


గాయపడిన అరవింద్‌కుమార్

బీబీనగర్ : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. ఈ ఘటన బీబీనగర్ మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. బైక్‌లపై వస్తున్న ఇద్దరు యువకులు మండల కేంద్రంలోని పోచంపల్లి రోడ్డులో గల కిట్స్ కింగ్‌డమ్ స్కూల్ వద్ద ఎదురెదురుగా ఢీకొట్టుకున్నారు. ప్రమాదంలో ఇద్దరికి గాయాలు కావడంతో 108వాహనంలో భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండగా హైదరాబాద్‌కు తరలించినట్లు తెలిసింది. గాయపడిన యువకులు బీబీనగర్ పరిధిలోని రంగాపురం గ్రామానికి చెందిన అరుణ్, మహేందర్‌గా భావిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియ రాలేదు.

త్రైత సిద్ధాంత భగవద్గీత పుస్తకాల పంపిణీ

గుండాల : మండలంలోని గంగాపురం గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంధ పుస్తకాలను త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాక్షరి శంకర్, లక్ష్మీనారాయణ, సాయిరాజ్, రామరాజు, యాదగిరి, అశోక్, ఉపేందర్, కోటి, ప్రసాద్, యశ్వంత్, లత, ధనలక్ష్మి, రాణి, లావణ్య, కవిత, సక్కుబాయి పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం


హోమం నిర్వహిస్తున్న భక్తులు

భువనగిరిటౌన్ : పట్టణంలోని పోచమ్మ వాడలోని నల్ల పోచమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భం గా ఆలయంలో హోమం నిర్వహించారు. జరిగింది. అనంతరం భ క్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కంచెల మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు


కంచెల మైసమ్మ ఆలయ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

బీబీనగర్: మండలంలోని నెమురగొముల గ్రామ పరిధిలో గల కంచెల మైసమ్మ ఆలయ వార్షికోత్సవంలో ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్యామ్‌గౌడ్, సత్తిరెడ్డి, రాజేష్‌బాబు, బాల్‌రెడ్డి, ప్రభాకర్, బాలకృష్ణగౌడ్, అంజి, శ్రీరాములు, పాండు, వాసు, గోపినాయక్, రాములు పాల్గొన్నారు.

ఘనంగా ట్రినిటీ విద్యాసంస్థల వార్షికోత్సవం

చౌటుప్పల్ : మున్సిపల్ పరిధిలోని ట్రినిటీ విద్యాసంస్థల 15వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. వేడుకలో ప్రకృతి వైద్య నిపుణులు రామచంద్రరావు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్టు రాష్ట్ర చైర్మన్ రాజేందర్‌రెడ్డి, జిల్లా రవాణాశాఖ అధికారి రవీందర్ పాల్గొన్నారు.


గ్రామ దేవతల కళా ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు


విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రకృతి వైద్యనిపుణులు రామచంద్రరావు